## ప్రతి కార్యకర్తకు పార్టీలో గుర్తింపు..

**ఎమ్మెల్యే మెతుకు ఆనంద్**

ధారూరు, అక్టోబర్ 18: బీఆర్ఎస్‌తోనే ఘనమైన అభివృద్ధి జరుగుతున్నదని, పార్టీకోసం పనిచేసే ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని వికారాబాద్ జిల్లా బీఆర్ఎస్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ అన్నారు. బుధవారం ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ సమక్షంలో ధారూరు మండల పరిధిలోని మోమిన్‌కలాన్ గ్రామానికి చెందిన బీజేపీ కి చెందిన నాయకుడు బైండ్ల శ్రీకాంత్, మహేందర్, శ్యామ్, ప్రవీణ్ తదితరులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ ధారూరు మండల అధ్యక్షుడు రాజునాయక్, రవీందర్‌రెడ్డి, హరీశ్‌రావు, రాజుగుప్తా, వేణు గోపాల్‌రెడ్డి, నాయకులు ఉద్యమకారులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



బీఆర్ఎస్‌లో ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ సమక్షంలో చేరిన బీజేపీ నాయకులు

**జిన్నారం గ్రామంలో ..**

కోట్‌పల్లి, అక్టోబర్ 18 : బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధికి, ఇటీవల తీసుకొచ్చిన మేనిఫెస్టోను దృష్టిలో పెట్టుకుని ఇతర పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలోకి చేరుతున్నారని ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ అన్నారు. బుధవారం మండలంలోని జిన్నారం గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుంచి యువ నాయకులు బోయిని సాయికుమార్, శివకుమార్, సిద్ధు, పవన్ కుమార్‌రెడ్డి, శ్రీకాంత్, అశోక్‌రెడ్డి, శ్రీశైలం, వారు అనుచరులతో కలిసి 80మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే కండువాలను కప్పి ఆహ్వానించారు.

# ప్రతి గడపకూ సంక్షేమ ఫలాలు

**మంత్రి సబితాఇంద్రారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ నాయకులు**

బడంగ్‌పేట, అక్టోబర్ 18: మహేశ్వరం నియోజకవర్గంలో బీజేపీకి గడ్డు కాలం తప్పదని విద్యాశాఖ మంత్రి పి. సబితా ఇంద్రారెడ్డి అన్నారు. తుక్కుగూడలో బుధవారం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. తుక్కుగూడకు చెందిన 200 మంది బీజేపీ నాయకులు బుధవారం విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మంత్రి వారికి బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ఆమె అన్నారు. పల్లె, పట్టణాల్లో ప్రతి గడపకూ సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. ఇటీవల బీఆర్ఎస్ ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టోలో పేదలకు సంబంధించిన అనేక పథకాలను ప్రవేశపెట్టడం వలన ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందన్నారు. మహేశ్వరం నియోజకవర్గం వ్యాప్తంగా జరిగిన అభివృద్ధిని చూసి ప్రజలు ఓటు వేయాలని కోరారు. ఇతర పార్టీలకు ఓట్లు అడిగే అర్హత లేదన్నారు. ఓట్లు అడగడానికి వస్తున్న వారు ఏం చేస్తారో ప్రజలకు చెప్పడం లేదన్నారు. కార్యక్రమంలో తుక్కుగూడ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ భవానీ వెంకట్‌రెడ్డి, కౌన్సిలర్లు రవినాయక్, సుమన్, బీఆర్ఎస్ పార్టీ తుక్కుగూడ అధ్యక్షుడు లక్ష్మయ్య, యూత్ అధ్యక్షుడు రాజు, బీఆర్ఎస్ నాయకులు రాజు, సురేశ్, నర్సింహారెడ్డి, యాదగిరి, శ్రీనివాస్‌గౌడ్, శ్రీనివాస్, శ్రీలత, పద్మ ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి

# సమగ్రాభివృద్ధి కోసం..
# స్వచ్ఛందంగా..

జోరుగా బీఆర్ఎస్‌లో చేరుతున్న బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నేతలు

**ఉమ్మడి రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్‌లో చేరికల జోరు కొనసాగుతున్నది. బుధవారం ఆయా నియోజకవర్గాల్లోని గ్రామాల్లో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యేల సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యేలు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మాట్లాడుతూ పార్టీలో నాయకులు, కార్యకర్తలకు భరోసాను కల్పిస్తామన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలుపించుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు పేర్కొన్నారు.**

## బీఆర్ఎస్‌తోనే కార్యకర్తలకు భరోసా

**ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి**

**బీఆర్ఎస్‌లో చేరిన ఇబ్రహీంపట్నం, ఉప్పరిగూడకు చెందిన పలుపార్టీల నాయకులు, కార్యకర్తలు**



ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న పలుపార్టీల నాయకులు, కార్యకర్తలు..

ఇబ్రహీంపట్నంరూరల్, అక్టోబర్ 18 : పార్టీకి పునాదిలాంటి కార్యకర్తలకు భరోసాను కల్పిస్తామని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. బుధవారం ఇబ్రహీంపట్నంలో ఇబ్రహీంపట్నం, ఉప్పరిగూడ గ్రామాలకు చెందిన వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..బీఆర్ఎస్‌పార్టీ గెలుపుకోసం స్వచ్ఛందంగా పార్టీలోకి వస్తున్న నాయకులు, కార్యకర్తలంతా పార్టీ విజయానికి కష్టపడి పనిచేయాలని అన్నారు. పార్టీకోసం కష్టపడిపనిచేసే ప్రతి నాయకుడు, కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందని ఆయన అన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించటానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని అన్నారు. పేదప్రజల సంక్షేమం కోసం బీఆర్ఎస్ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోలో పేదలకు ఎంతో లబ్ధిచేకూరేలా ఉందని పేర్కొన్నారు. పేదల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిక్షణం తపిస్తారన్నారు. ప్రతి ఒక్కరూ బీఆర్ఎస్‌కు హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని కోరారు. ఈ సందర్భంగా ఉప్పరిగూడ నుంచి పలువురు నాయకులు, కార్యకర్తలు సర్పంచ్ రాంరెడ్డి సమక్షంలో చేరటంతో పాటు మున్సిపాలిటీకి చెందిన నాయకులు, కార్యకర్తలు కౌన్సిలర్లు యాచారం సుజాత రవిందర్, మంద సుధాకర్, బర్లాకి జగన్‌ల ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమాలకు ఆకర్షితులై..

పరిగి, అక్టోబర్ 18 : సీఎం కేసీఆర్ చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి పెద్ద ఎత్తున బీఆర్ఎస్‌లో చేరుతున్నారని పరిగి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల మహేశ్‌రెడ్డి అన్నారు. పరిగిలో బుధవారం పూడూరు మండలం మీర్జాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజిల్, సుధాకర్, ప్రకాశ్, సంజీవ్, అనిల్, షాలి, అబిద్, అక్రమ్, వహీద్, హకీమ్, హైమద్, అఫ్రాన్, తన్వీర్, గౌస్, ఫిరోజ్, అక్బర్ తదితరులతోపాటు 40 మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారందరికీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలోనే పేదలకు పారదర్శకంగా సంక్షేమ ఫలాలు అందుతున్నాయని తెలిపారు.



పార్టీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

**తిమ్మాపూర్‌లో 150 మంది చేరిక**

**బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే అంజయ్యయాదవ్**

కొత్తూరు, అక్టోబర్ 18: కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మాపూర్ 2వ వార్డులో ఎంపీటీసీ రాజేందర్‌గౌడ్ ఆధ్వర్యంలో 150 మంది వివిధ పార్టీలకు చెందిన వారు బుధవారం బీఆర్ఎస్‌లో చేరారు. షాద్‌నగర్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంతో ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ పార్టీ కండువా కప్పి వారిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ మాట్లాడుతూ కొత్తూరు మున్సిపాలిటీ అభివృద్ధికి రూ. 110 కోట్లు కేటాయించామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రవీందర్, కౌన్సిలర్ శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు దేవేందర్‌యాదవ్, జనార్దన్‌రెడ్డి, యాదయ్య, జనార్దనాచారి, భాస్కర్ గౌడ్, వెంకటాపురం నాగరాజు, శ్రీనివాస్, నర్సింహ, పాండు, నర్సింహ, సాయికిరణ్, శరత్‌చారి పాల్గొన్నారు.

## తిరుగులేని శక్తిగా బీఆర్ఎస్

**ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ సమక్షంలో పార్టీలో చేరిన ఎదిర గ్రామ బీజేపీ, కాంగ్రెస్ నాయకులు**

షాద్‌నగర్, అక్టోబర్18: తిరుగులేని శక్తిగా బీఆర్ఎస్ పార్టీ ఎదుగుతుందని ఎమ్మెల్యే వై.అంజయ్యయాదవ్ అన్నారు. బుధవారం షాద్‌నగర్ పట్టణంలో చౌదరిగూడ మండలం ఎదిర గ్రామానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరిన సందర్భంగా మాట్లాడారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలకు అతీతంగా అన్ని పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా సీఎం కేసీఆర్ ప్రజల ఇచ్చిన హామీలను చూసి ప్రతిపక్ష పార్టీల నాయకులకు నిద్రపట్టడం లేదని ఎద్దేవాచేశారు. సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని అన్ని వర్గాల ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. పార్టీలో చేరిన బీజేపీ నాయకుడు ముర్దద్ మురళి, నర్సింహ, ప్రవీణ్‌కుమార్‌రెడ్డిలతో పాటు 60 మంది బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు చేరారని తెలిపారు. కార్యక్రమంలో మొగులయ్య, శివప్రసాద్, శ్రీనివాసులు, అశోక్, వెంకట్రామిరెడ్డి, యాదయ్య, వెంకటయ్య, చెన్నయ్య, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన ఎదిర గ్రామ నాయకులు